# ఇండియన్ పాలిటీ

## వార్తల్లోని అంశాలు

**1.** 2017 ఏప్రిల్ 8న 'ఎన్నికల సమస్యలకు అనుసంధానంగా ఆర్థిక సంస్కరణలు' అనే అంశంపై ఎక్కడ సదస్సు జరిగింది?

1) హైదరాబాద్ 2) అమరావతి 3) దిల్లీ 4) బెంగళూరు

**2.** జనాభాకు తగినట్లు పార్లమెంట్ సీట్లు పెంచాలని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 'ఎన్నికల సమస్యలకు అనుసంధానంగా ఆర్థిక సంస్కరణలు' అనే అంశంపై జరిగిన సదస్సులో పేర్కొన్నారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్యను ఏ జనాభా లెక్కల ప్రకారం నిర్ణయించారు?

1) 1971 2) 1981 3) 1991 4) 2001

**3.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1976 ప్రకారం 2001 వరకు పార్లమెంట్, శాసనసభల స్థానాల సంఖ్య విషయంలో మార్పులు చేయకూడదు.

బి) 84వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 ప్రకారం పార్లమెంట్, శాసనసభల స్థానాల సంఖ్యను 2026 వరకు మార్చకూడదు.

సి) 87వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ప్రకారం 2001 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను భౌగోళికంగా, రిజర్వేషన్ల పరంగా పునర్వ్యవస్థీకరించారు. కానీ సంఖ్య విషయంలో ఎలాంటి మార్పు లేదు.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**4.** ఏ అధికరణం ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన జరుగుతుంది?

1) 81 2) 82 3) 79 4) 83

**5.** ఇప్పటి వరకు ఎన్ని డీ – లిమిటేషన్ కమిషన్‌లను నియమించారు?

1) 4 2) 6 3) 8 4) 5

**6.** 2002లో ఎవరి అధ్యక్షతన డీ – లిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది?

1) జస్టిస్ శ్రీకృష్ణ 2) జస్టిస్ పి.ఎన్. భగవతి

3) జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ 4) జస్టిస్ కుల్దీప్‌సింగ్

**7.** కిందివాటిలో డీ – లిమిటేషన్ కమిషన్ల ఏర్పాటుకు సంబంధించి భిన్నమైందేది?

1) 1952 2) 1964 3) 1972 4) 1982

**8.** లోక్‌సభ నిర్మాణం గురించి పేర్కొనే అధికరణం ఏది?

1) 81 2) 82 3) 83 4) 79

**9.** ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా లోక్‌సభ సభ్యుల సంఖ్యను 525 నుంచి 545 కు పెంచారు?

1) 30వ రాజ్యాంగ సవరణ చట్టం, 1972

2) 31వ రాజ్యాంగ సవరణ చట్టం, 1973

3) 32వ రాజ్యాంగ సవరణ చట్టం, 1973

4) 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976

**10.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) భారత రాజ్యాంగంలో లోక్‌సభ సభ్యుల సంఖ్య గురించి స్పష్టంగా పేర్కొన్నారు?

బి) పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను నిర్ధారిస్తుంది.

సి) 1951 ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని అనుసరించి రాజ్యసభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య 250.

డి) నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను 'గెర్రీమాండరింగ్' అంటారు.

1) ఎ, సి 2) ఎ, బి, సి 3) ఎ, సి, డి 4) బి, సి, డి

**11.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కేటాయించిన లోక్‌సభ స్థానాల సంఖ్య (వరుసగా)

1) 25, 17 2) 24, 18 3) 26, 16 4) 25, 18

**12.** 91వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 ప్రకారం (ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య (545) ఆధారంగా) గరిష్ఠంగా ఎంతమంది వ్యక్తులకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించవచ్చు?

1) 82 2) 83 3) 81 4) 78

## కేంద్ర మంత్రివర్గ విస్తరణ

**13.** 2016, జులై 5న జరిగిన మంత్రివర్గ విస్తరణ అనంతరం కేంద్రంలో మొత్తం మంత్రుల సంఖ్య?

1) 75 2) 76 3) 77 4) 78

**14.** ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి ప్రధానమంత్రిని, ఆయన సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు?

1) 75(1) 2) 74(1) 3) 78(a) 4) 77(1)

**15.** మంత్రిమండలి సమష్టి బాధ్యతను తెలిపే అధికరణం?

1) 75(1) 2) 75(2) 3) 75(3) 4) 75(4)

**16.** ఏ అధికరణం ప్రకారం కేంద్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతానికి మించకూడదు?

1) 75(1A) 2) 75(1B) 3) 75(3) 4) 75(2)

**17.** ఏ అధికరణం ప్రకారం కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలను ప్రధానమంత్రి రాష్ట్రపతికి తెలియజేస్తారు?

1) 78 2) 75 3) 74 4) 77

**18.** ఏ అధికరణం ప్రకారం ప్రధాని సలహాను అనుసరించి రాష్ట్రపతి కేంద్ర మంత్రిమండలి సభ్యులకు శాఖలను కేటాయిస్తారు?

1) 77 (1) 2) 77 (2) 3) 77 (3) 4) 75 (6)

**19.** ఏ అధికరణ ప్రకారం రాష్ట్రపతికి సహాయం చేయడానికి, సలహాలు ఇవ్వడానికి ప్రధానమంత్రి అధ్యక్షతన ఒక మంత్రిమండలి ఉండాలి?

1) 74(1) 2) 75(1) 3) 77(1) 4) 78(1)

**20.** 91 వ రాజ్యాంగ సవరణ చట్టం 2003 కి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?

ఎ) కేంద్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతానికి మించకూడదు. (ఆర్టికల్ 75(1A))

బి) రాష్ట్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య రాష్ట్ర శాసనసభ మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతానికి మించకూడదు. కనీస సభ్యుల సంఖ్య 12 కి తగ్గకూడదు. (ఆర్టికల్ 164 (1A))

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఏదీకాదు

### పార్టీ ఫిరాయింపులు

**21.** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం?

1) 52వ రాజ్యాంగ సవరణ చట్టం, 1985 2) 61వ రాజ్యాంగ సవరణ చట్టం, 1988

3) 44వ రాజ్యాంగ సవరణ చట్టం, 1978 4) 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002

**22.** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించిన షెడ్యూల్?

1) 5 2) 7 3) 8 4) 10

**23.** ఏ ప్రధాని కాలంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు?

1) ఇందిరా గాంధీ 2) రాజీవ్ గాంధీ 3) వాజ్‌పేయీ 4) వి.పి. సింగ్

**24.** పార్టీ ఫిరాయింపుల చట్టానికి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?

ఎ) ఈ చట్టం ప్రకారం సభ్యుల అనర్హతను నిర్ణయించే అధికారం సభాధ్యక్షుడికి ఉంటుంది.

బి) సభాధ్యక్షుడు పార్టీ ఫిరాయింపు ఫిర్యాదుపై నిర్ణయాన్ని తెలపడానికి నిర్ణీత కాలపరిమితి లేదు.

సి) సభాధ్యక్షుడిదే తుది నిర్ణయం. ఈ నిర్ణయాన్ని ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించకూడదు

1) ఎ, బి 2) ఎ, సి 3) బి, సి 4) ఎ, బి, సి

**25.** పార్టీ ఫిరాయించే సభ్యుల అనర్హత విషయంలో సభాధ్యక్షుడిదే తుది నిర్ణయం కాదని, అతడి నిర్ణయం న్యాయసమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు ఏ కేసులో స్పష్టం చేసింది?

1) జి. విశ్వనాథన్ Vs తమిళనాడు స్పీకర్ (1996) 2) కిహోటో హోలాహాన్ Vs జచిల్హు కేసు (1993)

3) చమేలీసింగ్ Vs స్టేట్ ఆఫ్ ఉత్తర్ ప్రదేశ్ (1996) 4) టి.ఎం.ఎ. పాయ్ Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక (1992)

**26.** పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ సభ్యుల అనర్హతకు సంబంధించిన రాజ్యాంగ అధికరణలు వరుసగా...

1) 102(2), 191(2) 2) 102(1), 191(1) 3) 101(2), 190(2) 4) ఏదీకాదు

**27.** ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సవరణలు చేశారు?

1) 92వ రాజ్యాంగ సవరణ చట్టం, 2003 2) 91వ రాజ్యాంగ సవరణ చట్టం, 2003

3) 93వ రాజ్యాంగ సవరణ చట్టం, 2005 4) ఏదీకాదు

**28.** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?

ఎ) ఒక రాజకీయ పార్టీ మరొక రాజకీయ పార్టీలో విలీనమైనప్పుడు విలీనమైన రాజకీయ పార్టీలోని సభ్యుల సభ్యత్వం రద్దవుతుంది.

బి) ఒక సభలోని పార్టీ మొత్తం సభ్యుల్లో 2/3వ వంతుకు తక్కువ కాకుండా విలీనానికి అంగీకరించినప్పుడు వారి సభ్యత్వం రద్దు కాదు.

సి) గుర్తింపులేని పార్టీ నుంచి వెళ్లినప్పుడు ఫిరాయింపు వర్తించదు.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి మాత్రమే 4) బి, సి మాత్రమే

**29.** పార్టీ ఫిరాయింపు వర్తించని సందర్భం ఏది?

1) పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభల్లో నామినేటెడ్ సభ్యులు 6 నెలల్లోగా ఏదైనా పార్టీలో చేరినప్పుడు

2) పార్టీ విప్‌ను ధిక్కరించినప్పుడు

3) స్వతంత్ర అభ్యర్థి ఇతర పార్టీలో చేరినప్పుడు

4) పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభల్లో నామినేటెడ్ సభ్యులు 6 నెలల తర్వాత ఏదైనా పార్టీలో చేరినప్పుడు

**30.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) రాష్ట్రపతి ఎన్నికకు విప్ వర్తిస్తుంది.

బి) రాష్ట్రపతి ఎన్నికకు విప్ వర్తించదు.

సి) రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో పేర్కొన్న అనర్హత నిబంధనలు రాష్ట్రపతి ఎన్నికకు వర్తించవు

1) ఎ, సి 2) బి, సి 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

## బడ్జెట్

**31.** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ఏ రోజున పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది?

1) ఫిబ్రవరి 1 2) మార్చి 1 3) జనవరి 1 4) ఫిబ్రవరి 28

**32.** మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏ రోజుతో ప్రారంభమవుతుంది?

1) ఫిబ్రవరి 1 2) మార్చి 1 3) ఏప్రిల్ 1 4) జనవరి 1

**33.** ఏ కమిటీ సిఫారసు మేరకు సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను వేరుచేసి 1924 నుంచి విడిగా ప్రవేశపెట్టడం ప్రారంభించారు?

1) సైమన్ 2) హంటర్ 3) చార్లెస్ ఉడ్ 4) అక్‌వర్త్

**34.** కేంద్ర బడ్జెట్‌కి (వార్షిక ఆర్థిక నివేదిక) సంబంధించిన రాజ్యాంగ అధికరణ?

1) 110 2) 112 3) 109 4) 117

**35.** రాష్ట్ర బడ్జెట్‌కి (వార్షిక ఆర్థిక నివేదిక) సంబంధించిన రాజ్యాంగ అధికరణ?

1) 112 2) 202 3) 212 4) 222

**36.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) భారత రాజ్యాంగంలో బడ్జెట్ అనే పదం వాడలేదు. బడ్జెట్‌ను వార్షిక ఆర్థిక నివేదికగా (Annual – financial Statement) గా పేర్కొన్నారు.

బి) రాష్ట్రపతి అనుమతితో బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి.

సి) ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు.

1) బి, సి 2) ఎ, బి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**37.** కేంద్ర ప్రభుత్వం 2016, జులై 6న నియమించిన డాక్టర్ శంకర్ ఆచార్య కమిటీ ఆర్థిక సంవత్సరం ఏ తేదీన ప్రారంభం కావాలని సిఫారసు చేసింది?

1) జనవరి 1 2) ఫిబ్రవరి 1 3) మార్చి 1 4) ఏప్రిల్ 1

## జవాబులు

1-3; 2-1; 3-4; 4-2; 5-1; 6-4; 7-4; 8-1; 9-2; 10-4; 11-1; 12-1; 13-4; 14-1; 15-3; 16-1; 17-1; 18-3; 19-1; 20-3; 21-1; 22-4; 23-2; 24-4; 25-2; 26-1; 27-2; 28-4; 29-1; 30-2; 31-1; 32-3; 33-4; 34-2; 35-2; 36-4; 37-1.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**

www.eenadupratibha.net